చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిర్వహణను సర్వే చేయండి

- అదనపు కమిషనర్ శర్మద

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ల ఆదేశాల మేరకు సచివాలయాల పరిధిలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలను గుర్తించి, వాటి నిర్వహణ వివరాలను సర్వే చేయాలని అమెనిటీస్ కార్యదర్శులకు అదనపు కమిషనర్ శర్మద నిర్దేశించారు. అందుకు సంబంధించిన సర్వే శిక్షణను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ తయారీ రంగం, సేవల రంగం, వాణిజ్య రంగం, రిటైల్ రంగాల ద్వారా నడుస్తున్న పరిశ్రమల సమగ్ర సమాచారాన్ని సర్వే ద్వారా సేకరించి ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. మొబైల్ యాప్‌ను ఉపయోగించి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్ కుమార్, సచివాలయాల అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 2, మార్చి 2024 4పేజీలు

జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల:జడ్పీ ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలో 46648 మంది విద్యార్థులకు రూ. 35.73 కోట్ల నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యాదీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ , మేయర్ స్రవంతి, అధికారులు, విద్యార్థులు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ అరుణమ్మ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక కష్టాలతో తమ పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన పథకం విద్యార్థులకు ఓ వరంలా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023-24 మొదటి త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు రూ. 708.68 కోట్ల ఫీజుల మొత్తాన్ని ముఖ్యమంత్రి జమ చేయడం చారిత్రాత్మక నేపథ్యమన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించిన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెన ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యాభ్యసించి గొప్ప ఉద్యోగాలు పొంది తమ కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెనతో ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య చదివే అవకాశం కలిగి, బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైందన్నారు. విద్యార్థులు ఈ గొప్ప కార్యక్రమంలో డిఆర్వో లవన్న, సోషల్, బీసీ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను

వందశాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చి రాష్ట్ర చరిత్రలో సరికొత్తఅధ్యయనానికి నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరుపరిధిలో రూ. 20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను,నుడా నిధులు17 లక్షల వ్యయంతో నిర్మించినకమ్యూనిటీ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పొదలకూరు గ్రామ పంచాయతీకి 2019 - 2024 మధ్య కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని వెల్లడించారు. సిమెంట్ రోడ్లు,సైడ్ కాలవలు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, సాగునీరు, విద్యుద్దీకరణ వంట సౌకర్యాలను కల్పించామన్నారు. పొదలకూరులో 4.82కోట్లతోలే అవుట్లు అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. పొదలకూరులో 1165 కుటుంబాలకు ఒకే విడతలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని,మరో 385 కుటుంబాలకు లే అవుట్లు సిద్ధం చేసి వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని వెరసి1550 మందికి పంపిణీ చేయగలుగుతున్నామన్నారు. విద్యుద్దీ కరణకు సంబంధించి 2.22 కోట్లువెచ్చించామని పేర్కొన్నారు. పొదలకూరు నుండి రాపూరు ప్రధాన రహదారిని 2 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకు దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్లను మన రాష్ట్రంలో59లక్షలమందికి 3000/- లవంతున అందిస్తున్నామన్నారు. గ్రామ వాలంటీర్లు ప్రతి నెల ఒకటో తారీఖున ప్రొద్దున్నే తలుపు తట్టి పెన్షన్లను అందించే విధంగా ఏర్పాట్లు చేసినఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైయస్సార్ ఆసరా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రపంచంలో ఎవరికైనా ఏమీ ఊరికినే రావుఎవరూ ఊరికే ఇవ్వరు అనే విషయం గ్రహించి, అందరూ అప్రమ త్తంగా ఉండాలి ఖాళీ సమయాలలో అదనపు ఆదాయం ఆర్జించమంటూ పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేద్దామనుకునే వారినే లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు. తస్మాత్ జాగ్రత్త. ఉద్యోగంతో కంపెనీలు జీతాలు ఇస్తాయి... అంతేగానీ డబ్బులు తీసుకోవు. క్రిప్టో కరెన్సీ స్కాం,రిమోట్ యాక్సెస్ ఫ్రాడ్" అంటూ సరి కొత్త ఎత్తుగడతో ప్రజలనుదోచేస్తున్న సైబర్ నేరగాళ్ల అనిజిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో సులువుగా ఎక్కువ డబ్బులుసంపాదించాలనేఆశను సైబర్ నేరగాళు అస్త్రంగాఎంచు కుంటున్నారు. జిల్లాలో ఇటీవల సైబర్ నేరాలు జరిగిన కొన్ని సంఘటనలు ప్రీపెయిడ్ టాస్క్ ల ఫ్రాడ్ ద్వారా 13 లక్షలు కోల్పోయారు. నకిలీ వెబ్ సైట్స్ లో ఇన్స్టెంట్ ఫ్రాడ్ ద్వారా 10 లక్షలు పోగొట్టు కున్నారు. యూట్యూబ్ లో వీడియోలకు లైక్స్, రివ్యూల ద్వారా అధిక నగదు సంపాదించవచ్చని 9.5 లక్షలు కోల్పోయారుఫ్లైట్ టికెట్స్ బుక్చేస్తే అధిక నగదు సంపాదించ వచ్చని 3.5 లక్షలు కోల్పోయారు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రాం ద్వారా అపరిచిత వ్యక్తులు స్నేహితులుగా మారి ఫారెన్ నుండి గిఫ్ట్ పంపుతున్నామని నమ్మించి లక్షలుకాజేశారు. ఫేక్ మొబైల్ యాప్లను ఇన్స్టాల్చేయకండి. వ్యక్తిగత సమాచారం జాగ్రత్తగా ఉంచండి: ఉద్యోగ అవకాశం గ్రహీత యొక్క చట్టబద్ధత గురించిన సమాచారం మీకు ఖచ్చితంగా తెలియకపోతే, బ్యాంక్ ఖాతా నంబర్లు, ఆధార్ కార్డ్ ఫోన్ నంబర్లు లేదా గుర్తింపు పత్రాల కాపీలు వంటి సున్నితమైన వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దు. సైబర్ నేరాలపై దాడుల వల్ల వ్యక్తిగతంగా, ఆర్థికంగాభారీనష్టం వాటిల్లు తుందన్నారు. సైబరు నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినపుడు ఎటువంటి సంకోచం, సందేహాలు పెట్టుకోకుండా వెంటనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలనిజిల్లాలో పోలీస్ యంత్రాంగం 247 అందుబాటులో ఉన్నారు. పోలీసులను మీ కుటుంబ సభ్యులవలెభావించి మీ సమస్యలను తెలియపరిచి పరిష్కరిం చుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలు ఇతర ఆన్లైన్ మోసాల బారిన పడిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సైబర్ మిత్ర వాట్సాప్ నంబరును 9121211100, 1930, NCRP Portal nsTT cybercrime.gov.in లకు సమాచారం తెలియజేయాలని తద్వారా సమస్య పై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

నౌకలోని హ్యాచ్‌లో శ్వాస అందక ఇద్దరు మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టులో ఆరవ నెంబర్ బెర్త్ లో బొగ్గు దిగుమతి చేస్తున్న హేచ్ మ్యాన్ హోల్ లో దిగుతూ అందులో కార్బన్డయాక్సైడ్ అధికంగా ఉండి ఆక్సిజన్ తక్కువగా ఉండడంతో ఊపిరాడక కింద పడి ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన అదానీ కృష్ణపట్నం పోర్ట్ ఆరవ నెంబర్ బెర్త్ వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసుల, బంధువుల కథనం మేరకు ముత్తుకూరు కు చెందిన కోడూరు కదిరి వేలు 32, గోపాలపురం కు చెందిన కవరగిరి యశ్వంత్ 22 గత కొంతకాలంగా రోజువారి కూలి ప్రాతి పదికన అదానీ కృష్ణపట్నం పోర్టు లో నౌకలు బొగ్గు, ఐరన్ఓర్ లు ఇతర దేశాల నుండి ఇక్కడికి తీసుకొని వచ్చినప్పుడుహ్యాచ్ ఓపెన్ చేసి అందులో ఉన్న మెటీరియల్ క్రేన్ బకెట్ సహాయంతో దిగుమతి చేయడం జరుగుతుందన్నారు. అయితే హేచ్‌లో బకెట్‌తో దిగుమతి చేశాక హ్యాచ్ గోడలకు అక్కడక్కడ బొగ్గు అతుక్కుని ఉంటుం దన్నారు. అలాంటి మెటీరియల్ను కత్తవల, పొడవాటి రేకుల సహాయంతో వాటిని కార్మికులు మ్యాన్ హోల్ ద్వారా కిందికి దిగి క్లీన్ చేస్తుంటారు. యధావిధిగా హేచ్ మ్యాన్ హోల్ ద్వారా కార్మికులు కిందికి దిగే క్రమంలో మ్యాన్ హోల్ ఓపెన్ చేసి కొద్దిసేపు అలాగే ఉండడంవల్ల అందులోని విషవాయువు అయిన కార్బన్డయాక్సైడ్ బయటికి వెళ్ళిపోతుంది అని కొద్దిసేపు తర్వాత అందులో దిగితే ఎలాంటి ప్రమాదం ఉండదని తోటి కార్మికులు చెబుతున్నారు. మ్యాన్ హోల్ ఓపెన్ చేసిన వెంటనే క్లీనింగ్ కొరకు హడావిడిగా కార్మికులు దిగడంతో అందులో ఉండే రసాయనిక వాయువు ప్రభావం వారికి తగిలి శ్వాస ఆడక చనిపోయి కిందికి దిగే మెట్ల పైనుండి కింద పడడంతో గాయాలు కూడా అయి ఉంటాయని కార్మికులు చెబుతున్నారు. మృతి చెందిన కదిరి వేలు భార్య సారక్క మూడేళ్ల కిందట కసుమూరు దర్గా సమీపంలో కొండ వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో మరణించడం జరిగింది. వారికి ముగ్గురు ఆడపిల్లలు ఇప్పటికే తల్లి లేని పిల్లలుగా ఉన్న వీరికి తండ్రి కదిరి వేలు కూడా చనిపోవడంతో తల్లిదండ్రులు లేని అనాధలు అయ్యారని చుట్టుపక్కల వారు వాపోతున్నారు. దీంతో ముత్తుకూరు లోనికదిరి వేలు నివాసం వద్ద విషాదఛాయలు నెలకొన్నాయి. అలాగే గోపాలపురం కు చెందినకవర గిరి యశ్వంత్ కు వివాహం కాలేదు ఈనెల మూడవ తేదీన యశ్వంత్ కు వివాహం జరగాల్సి ఉంది. యశ్వంత్ తండ్రి కి ఇద్దరు కుమారులు కాక ఇప్పటికే ఒకరికి వివాహం అయి ఉంది. రెండు రోజుల్లో వివాహ సంబరాల్లో ఉండాల్సిన కుటుంబం యశ్వంత్ చనిపోవడంతో గోపాలపురంలోని తన నివాసం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. కృష్ణపట్నం పోర్టు ఎస్ఐ శివ నాంచారయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

వందశాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్: మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి) పథకం ద్వారా సంఘ బంధాలకు చెల్లిస్తామని మాట ఇచ్చిన ప్రకారం నాలుగో విడతల్లో వారి ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. ఒక్క పొదలకూరు లోనే 1076 సంఘ బంధాలకు 33 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో 18.750/- రూపాయల వంతున మూడు విడతలు చెల్లించామని, మరో విడత జమ చేస్తామని తెలిపారు. నేతన్న నేస్తం , కాపు నేస్తం,ఈ బీసీ నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వంటి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు పరచామన్నారు. మీ కుటుంబంలో మేలుజరిగితేనేనాకుఅండగానిలవమని,ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రైతులకుగిట్టుబాటుధరకల్పించడం వర్షం వెలిసిన వెంటనే రైతులకు నారుమళ్లు అందించడంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టిందని వివరించారు.పొదలకూరులోమా తండ్రి పేరుతో కాకానిరమణారెడ్డి నగర్ గా పిలవబడే ఈ ప్రాంతంలో అనేకమంది పేదలు నివసిస్తూ ఉన్నారని, వారికి గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే సిమెంట్ రోడ్లు , త్రాగునీరు, విద్యుదీకరణ వంటి పనులను చేపట్టి పూర్తి చేసామన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండే విధంగాచర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్పిటిసి నిర్మలమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం

విశాలాంధ్ర – మనుబోలు : మనుబోలు టిడిపి మార్చి ఒకటవ తారీఖు వాలంటీర్లు వైసిపి నాయకులు మనుబోలులో పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని ఇది నిబంధనల ప్రకారం విరుద్ధమని టిడిపి యువ నేత పచ్చిపాల రామిరెడ్డి ఖండించారు .ఈ విషయమై శుక్రవారం ఎంపీడీవో ప్రసాద్ రావుకు వినతిపత్రం అందజేశారు. వాలంటీర్లు వైసిపి నాయకులు ప్రజలకు పెన్షన్ అందజేసే క్రమంలో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని కనుక ఎంపీడీవో స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయని పక్షంలో తాము ఎన్నికల కమిషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎప్పుడు లేని విధంగా నాయకులు చేతుల మీదుగా పింఛన్ ఎందుకు పంపిణీ చేయాలని ప్రశ్నించారు. ఈ విధంగా పంపిణీ చేయడం వల్ల ముందుగా ఓటర్లను ఆకట్టుకునే అవకాశం ఉందని కనుక ఎంపీడీవో స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు రాయపాటి కిరణ్ కుమార్, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డు వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర – కావలి : పట్టణంలోని 22వ వార్డు నుండి పలువురు ముస్లిం వైసీపీ నేతలు టీడీపీ లో చేరారు.. 22వ వార్డు ఇంచార్జి కుందుర్తి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ సలీం, అబ్దుల్లా, షాకీరా, రేష్మ, మోబినా, అబ్దుల్ అజీజ్, కరిష్మా, ముంతాజ్, వాహీదా, తాసిన్, యాసిన్, రియాజ్, ఖాదర్ బాషా, మస్తాన్, ఖలీల్, గౌసియా, తదితర ముస్లింలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావ్య గెలవాలని ముస్లిం మహిళలు బయటకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. రాష్ట్రంలోని రాక్షస పాలన పోవాలని, స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. కావలికి సేవ చేస్తానని, అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర–ఆత్మకూరు : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు పరీక్షలు జరగను న్నాయి. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 8 గంటలకే చేరుకున్న విద్యార్థులు తమ హాల్ టిక్కెట్ నెంబర్లను సరిచూసుకుంటూ కేంద్రాలకు వెళ్లారు. తమ పిల్లలను పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చిన తల్లిదండ్రులు కేంద్రాల వద్ద ఎదురుచూపులు చూశారు.ఆత్మకూరు సీఐ జీ వేణు పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జెరాక్స్ సెంటర్లను ఉదయం మూసివేయించారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

నీటిని తరలిస్తే ఒప్పుకునేది లేదు

: కమిషనర్ కు వినతిపత్రం అందచేసిన కౌన్సిలర్ సూరా

విశాలాంధ్ర–ఆత్మకూరు : నారంపేట వద్ద ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు సోమశిల పైప్ లైన్ ద్వారా నీటిని తరలిస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని, దీని వల్ల పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య ఏర్పడుతుందని, కొత్త వనరుల ద్వారా మంచినీటిని పారిశ్రామికవాడకు ఏర్పాటు చేసుకోవాలంటూ మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో73వ అంశం కింద సోమశిల నుంచి ఆత్మకూరుకు వచ్చే మంచినీటి లైన్ ద్వారా నారంపేట సెజ్ కు నీళ్లు ఇవ్వాలని పెట్టారని, ఇది ఎంతో హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు తీసుకొచ్చిన పైప్ లైన్ నాశనమవుతుందని, ఇలా నీటిని ఇస్తే అఖిలపక్ష నేతలతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట గొట్టిగుండాల బుజ్జిరెడ్డి ఉన్నారు.

చల్లటూరు ఎస్సీ కాలనీలో టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర – రాపూరు : రాపూరు మండలం చల్లటూరు గ్రామం ఎస్సీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించిన ట్లు ఐ టి డి పి కోఆర్డినేటర్ బక్క శంకర్ తెలిపారు.వెంకటగిరినియోజ కవర్గం మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి కురు గొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు క్లస్టర్–4 ఇంచార్జ్ నువ్వుల శివ రామ కృష్ణ సూచనల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ కార్య క్రమాన్ని చల్లటూరు గ్రామంలో ఎస్సీ కాలనీ శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు .పంచాయతీ ఐటిడి పి కోఆర్డినేటర్ బక్క శంకర్ మరి యు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బక్క శ్రీహరి , దశయ్య, వాన బుజ్జి, బక్క నరసింహ, వాన కిరణ్, మరియు మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర– లింగసముద్రం: మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శుక్రవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా రెండు డిజిటల్ లైబ్రరీను ఆయన ప్రారంభించారు. అనంతరం పెద్దాల పంచాయతీలో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన తన అనుభవంతో కూడిన వ్యాఖ్యలు అందరినీ ఆలోచింపజేశాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలతో రైతులు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు ముఖ్యంగా వీఆర్ కోట గ్రామంలో రికార్డులే మాయం కావడంతో రికార్డులు తెప్పించటానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చిందని అన్నారు అదేవిధంగా రాజుపాలెం గ్రామంలో రికార్డులు తెప్పించామని ఎన్ని రికార్డులు తెప్పించిన అధికారులు ప్రజల భూ సమస్యలు పరిష్కారంలో జాప్యం చేయడం బాధ కలిగిస్తుందని అన్నారు ఇటీవల ఒక మిత్రుడు తనకు ఒక వీడియో పెట్టారని 140 కోట్లు జనాభా భారతదేశంలో న్యాయ వ్యవస్థకు సంబంధించి కోట్లాదిమంది అధికారులు పై స్థాయి నుంచి కింది స్థాయికి ఉన్న సమస్యలు పరిష్కారంలో జాప్యం జరుగుతుందని వేల కేసులు ఇంకా దశాబ్దాలు తరబడి కొనసాగుతున్నాయని అన్నారు ఇలాంటి కేసులు సద్బుత్తమైన పరిష్కరించాలని కోరారు భూమిని నమ్ముకున్న ఎవరు ఎప్పుడు నష్టపోలేదని భూమి భవిష్యత్ అందిస్తుందని అన్నారు ఉదాహరణకు కరేడు తీర ప్రాంతంలో 14 వేల రూపాయలు ఉండేదని ఆనాటి పేదల కష్టాలు వారి నిత్య జీవన అలవాట్లు కారణంగా భూములు అమ్ముకున్నారని ప్రస్తుతం అక్కడ ఎకరా భూమి 30 నుండి 45 లక్షలు రూపాయలు ఉందని అందువలన ప్రతి ఒక్కరు తమకున్న భూమిని స్థలాన్ని జాగ్రత్తగా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య తాసిల్దార్ ఎంపీడీవో పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు వైసీపీ ఎంతో మేలు చేసింది

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: నాయి బ్రాహ్మణులకు వైసీపీప్రభుత్వం ఎంతో మేలు చేసిందని నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఆత్మీయత సమ్మేళనం కార్యక్రమం వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి మరియు టీటీడీ బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమాల పుల్లయ్య ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి వల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎంతో మేలు జరిగిందని మునుముందు జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణ చట్టసభల్లోకి శాసన మండలం ద్వారా తీసుకొస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మార్కాపురం రామారావుఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కోశాధికారి వేణు కళాకారుల సంఘం అధ్యక్షులు కరేటి సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ యువజన కార్యదర్శి చింతలపూడి సురేష్ మరియు కందుకూరు పట్టణ నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు

ప్రజా పోరు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర – మనుబోలు : మనుబోలు మండలం సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం మనుబోలు మండలంలో మూడు రోజుల పాటు గ్రామాలలో తిరిగి కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేయడం.రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలన నయంద కట్టడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగుతందన్నారు.ఈ కార్యక్రమం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్లి.వెంకట్ కృష్ణ రెడ్డి ప్రారంభం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం – కో – కన్వీనర్. ఆరు ముళ్ల. మురళి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నేత బోలా శ్రీను, ఓజిలి సుధాకర్, రాచూరు వెంకయ్య బిరుదువోలు అజయ్ కుమార్ రెడ్డి. ముప్పవరపు. చిన్న. ఉగ్గుముడి. చంద్ర రెడ్డి. పాలిపోయిన. రాజశేఖర్. పట్నం హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర – మనుబోలు : మనుబోలు జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మొత్తం తమ జూనియర్ కళాశాలలో 93 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా నలుగురు గైరు హాజరయ్యారని తెలిపారు. 89 మంది పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో విద్యార్థులు 30 మంది ఉన్నారని పేర్కొన్నారు .ఈ పరీక్షలు సాగుతున్నాయని అన్నారు. అదేవిధంగా మెడికల్ క్యాంపు విద్యార్థులకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు అన్నారు. తొలిసారిగా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అనంతరామయ్య : సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ప్రముఖ న్యాయవాది శాంతి సంఘీభావసంఘం నాయకులు కామ్రేడ్ వేములపాటి అనంతరామయ్య 9 వ వర్ధంతి సందర్భంగాశుక్రవారం నెల్లూరులో సి.పి.ఐ నగర కార్యాలయం నందు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ సీనియర్ నాయకులు వి.రామరాజు మాట్లాడుతూ, అనంత రామయ్య న్యాయవాదిగా జిల్లాలో రాష్ట్రంలో పేరుగాంచిన వ్యక్తిగా,కమ్యూనిస్టు నాయకుడుగా ,పేదలపక్షపాతిగా గుర్తింపు కలిగిన వ్యక్తి. ప్రపంచ దేశాల లో సైతం ఆయన కు ప్రత్యేక గుర్తింపు ఉంది నెల్లూరు జిల్లాలో ఆయన రాజకీయ అజాతశత్రువుగా నిలిచాడని అన్ని రాజకీయ వర్గాలు నిత్యం ఆయన సూచనలు సలహాలు తీసుకునేటువంటి వారిని రామరాజు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ అనంతరామయ్య న్యాయవాదిగా కోర్టులో న్యాయం పక్షాన ఆయన చేసిన పోరాటాలు ఎన్నో ఉన్నాయని ఆయన ఒక కార్మిక నాయకుడిగా నెల్లూరు జిల్లాలో మున్సిపల్ వర్కర్లతో పాటు మోటార్ లేబర్ యూనియన్లతో పాటు ఎన్నో యూనియన్ లను ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తి అలాగే కార్మికులకు న్యాయపరంగా వచ్చే సమస్యలను పట్ల కోర్టులో తాను వారి పక్షాలు నిలబడి పోరాడినటువంటి వ్యక్తి అనంతరమయ్య అతనిని స్మరించుకోవడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకోపోవడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని అంకయ్య అన్నారు. విశాలాంధ్ర జిల్లా విలేఖరి దయాశంకర్ మాట్లాడుతూ అనంతరం అమ్మాయిగారి కుటుంబానికి మా కుటుంబానికి చాలా సాహిత్యమైనటువంటి సంబంధం ఉందని దాదాపుగా 70 సంవత్సరాల పైనుంచి ఇరు కుటుంబాలకు సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. వేములపాటి అనంతరామయ్య శాంతి సంఘీభావ సంఘం ద్వారా ప్రపంచంలో పలు దేశాలను అక్కడ జరిగే ఎటువంటి శాంతి సంఘ మహాసభలకుహాజరు కావడమేకాక చేగువేరా,నెల్సన్ మండేలా,కురుచేవ్, రమేష్ చంద్ర, పెరిన్ రమేష్ చంద్ర లాంటి ప్రపంచ శాంతి సంఘీభావ సంఘనాయకుల తో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. పౌరసమితి పేరుతో నెల్లూరు నగరంలో మున్సిపాలిటీలో అన్ని వాటిలలో అభ్యర్థులు నిలబెట్టడంలో కూడా అనంతరామయ్య ఎంతో కృషి చేశారని, అలాగేసింహపురి టాక్స్ ప్లేయర్స్ అసోసియేషన్ పేరుతో ఆనాడు మున్సిపాలిటీ పై ఇంటి పన్నులు తగ్గించాలని పోరాటం చేసి విజయం సాధించినటువంటి ఘనత అనంతరామయ్య కూడా పాలు పంచుకోవడం జరిగిందని గుర్తు చేశారు.డైబ్బై సంవత్సరాల క్రితమే ఆయన ఆదర్శ వివాహం చేసుకుని ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా తననితానునిరూపించుకున్నాడని అన్నారు.అలాంటి మహానుభావులను గుర్తుచేసుకుని నేటి తరానికి వారి సేవలు తెలియజేయడమే ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.జిలానీఖాన్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్ సిపిఐ నెల్లూరు నగర నాయకులు వాటంబేటి నాగేంద్ర ,పి.లీలామోహన్ ,షేక్.ముక్తియార్ కె.స్టాలిన్ ,లజపతిరాయ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాలకు వేలం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రవాణాశాఖ వారిచే తనిఖీలు నిర్వహించి నిర్బంధించిన వాహనములను ఇంకను విడుదల చేసుకోకుండా ఉన్న, నిర్బంధించిన వాహనములను ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా వివిధ ప్రాంతాలలో కందుకూరు ఆర్టీసీ డిపో నందు, కందుకూరు మోటర్ వాహన తనిఖీ అధికారి కార్యాలయం నందు ఉన్న వాహనములను మార్చి 06 న ఉదయం 11:00 గంటలకు కందుకూరు మోటార్ వాహనం తనికె అధికారుల నందు వేలం వేయుటకు నిర్ణయించడం జరిగిందని మోటారు వాహనాల తనిఖీ అధికారి మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం వేసే వాహనం యొక్క నెంబర్, మోడల్ తయారు చేసిన కంపెనీ వివరాలు ఆఫీస్ నోటీస్ బోర్డ్ నందు ఉంచామన్నారు. వేలానికి సిద్ధంగా ఉన్న వాహనములను అవి ఉన్న స్థలము యందు ఉంచి కందుకూరు మోటారు వాహనమున తనిఖీ అధికారి వారి కార్యాలయం నుండి వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే సభ్యులు రూ.5000/- డిపాజిట్ గా డీడీ లేదా క్యాష్ రూపంలో ఎస్ఆర్టిపి కావలి వారి పేరున చెల్లించాలన్నారు. వేలం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ చట్టంలో ఉన్న అంశముల పరిధిలో నిర్వహించబడుతుందని తెలిపారు. వేలంలో పాల్గొన సభ్యులు జీఎస్టీ నెంబర్ తప్పని సరిగా కలిగి ఉందాలన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు పద్మావతి కళ్యాణ మండపం అధినేత యనమల వెంకయ్య ఆధ్వర్యంలో ఎస్సై అజయ్ కుమార్ చేతుల మీదుగా హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. గత ఐదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న అంకయ్యను ఏ ఎస్ డబ్ల్యూ ఓ నరసింహారెడ్డి అభినందించారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - మర్రిపాడు: మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం నుండి ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రారంభమైయ్యాయి. మొదటి రోజు ప్రథమ సంవత్సరానికి సంబందించి 247మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 236మంది హాజరైనారు.ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కళాశాల ప్రిన్సిపల్ హనుమంతు రాజు విద్యార్థుల కు అన్నీ ఏర్పాట్లు చేయగా విద్యార్థులు పరీక్షా సమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు.ఇంటర్ పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144సెక్షన్ అమలు తో పాటు పోలీస్ బందోబస్త్, జెరాక్స్ సెంటర్ లను మూపించడం జరిగిందని ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. నేడు ద్వితీయ పరీక్షలు మొదలుకానుండగా ఈ ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ హనుమంత రాజు పేర్కొన్నారు.

7న మైండ్ గేమ్ చిత్రం విడుదల

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నూతనంగా నిర్మించిన మైండ్ గేమ్ చిత్రం మార్చి 7వ తేదీన విడుదల చేస్తున్నట్లు, ఆ చిత్రం దర్శకులు కిషోర్ శ్రీకృష్ణ తెలిపారు. కలెక్టరేట్ సమీపంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆ చిత్రం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవి, శ్రీలక్ష్మి మూవీ మేకర్స్ సంయుక్త ఆధ్వర్యంలో చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సైకలాజికల్ థ్రిల్లర్ ఈ చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. శ్రీరామ్ హీరోగా, మధుప్రియ, విజయలక్ష్మిలు హీరోయిన్లు గా, జబర్దస్త్ అప్పారావు, కే.వాసు, కిషోర్,కుమార్, శ్రీహరి లో విభిన్న పాత్రలలో నటించారని తెలిపారు. ఈ చిత్రం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. తాము నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షక దేవుళ్ళు ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హీరో శ్రీరామ్, హీరోయిన్ మధుప్రియ, చిత్ర యూనిట్ బాలు, మహేష్, ప్రవీణ్ కుమార్, భరణి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో రక్తదానం శిబిరం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రధాన వైద్యా ధికారిని డాక్టర్ నర్మదా ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ నర్మదామాట్లాడు తూ రక్తదానం చేయడం వల్ల మరొకరి జీవితాన్ని కాపాడిన వాళ్ళు అవుతారని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం ఇచ్చారని తెలియజెసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ శ్రీనివాస్, డాక్టర్ రేష్మ, డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు, హాస్పిటల్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

టీడీపీ లో చేరిక

విశాలాంధ్ర -బిట్రగుంట : బోగోలు పంచాయితీ రజక సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 20 రజక కుటుంబాలవారు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సంద ర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బట్టలమలినాన్ని ఎలాఅయితే వదలగొడుతారో, అలాగే ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని కూడా వదిలించాలని రజకులను కోరారు. రజకులకు సంబందించి చంద్రబాబు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వంలో రజకులకు ఎలాంటి పథకాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుర్ర మధుసూదన్ యాదవ్‌ను కలిసిన పార్టీ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ను కలవడానికి పార్టీ శ్రేణులు అభిమానులు కోలాహలంగా తరలివచ్చారు. కందుకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం పార్టీ శ్రేణులతో ఆయన ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్ ప్రోగ్రాం కిపార్టీ శ్రేణులు,కార్యకర్తలు, వైయస్సార్సీపి అభిమానులు భారీగా తరలివచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో గెస్ట్ హౌస్ కిక్కిరిసింది.అక్కడ కూర్చున్న ప్రతి కార్యకర్తను ఆయన ఎంతో అభిమానంగా పలకరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గానికి రావడం జరిగిందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు బాధ్యతతో పనిచేసే పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గంగిరెడ్డి, రఫీ, వెంకటరామిరెడ్డి, రాఘవరెడ్డి, నగళ్ల నారయ్య,పల్నాటి చెన్నయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి ధ్వంసం- అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు నుండి నెల్లూరు ప్రధాన రహదారి తూ మాయి (రామదెయపల్లి) రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా వుండడం రాష్ట్ర రహదారుల శాఖ అధికా రుల నిర్లక్ష్యం కారణంగా పలుచోట్ల రోడ్డు కొంచెం కావడంతోపాటు నిర్దేశి త సూచికలు లేని కారణంగా తరచు ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రాపూరు మండ లం (రామదెయ పల్లి) తూమాయ రోడ్డు పాయింట్ వద్ద ప్రధాన రహ దారికి అడ్డంగా రోడ్డు ధ్వంసం కావ డంతో ఇటుగా రాకపోకలు సాగే ఆర్టీసీ బస్సులు ,ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. దెబ్బతిన్న ఈ రోడ్డును మరమ్మత్తు లు చేయాలని ఆలోచన రాష్ట్ర రహ దారుల శాఖ అధికారులకు కలగక పోవడం పట్ల వాహన చోదకులు, ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నా రు. అలాగే రాపూరు నెల్లూరు ప్రధా న రహదారి మార్గాన పలుచోట్ల వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు తప్ప వీటిపై సంబంధిత చిహ్నాలు ఏర్పా టు చేయకపోవడంతో రాకపోకలు సాగే వాహనాలు ముందు వేగని రోధకాలను గమనించక ప్రమాదాల కు గురవుతున్న సంఘటనలు అధి కంగా ఉన్నాయి.

ANDHRA PRADESH STATE CO-OPERATIVE RURAL IRRIGATION CORPORATION.

e-procurement Tender Notice

Tenders Invited from contractors for NIIT No.
02/EE/APSCRIC/NLR/2023, dated: 21.02.2024
Start Date: **02.03.3034** at 07.00P.M.
Last date for receipt of tenders : 07.03.2024 upto 04.00P.M.
NOTE: Details can be viewed at https://tender.eprocurement.gov.in or contact in person at the office of the E.E., APSCRIC, SPSR Nellore, Cell: (9182554228).

Sd/- Executive Engineer,
APSCRIC, SPSR, NELLORE.

డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర - మర్రిపాడు: మండల పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలో పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూంను శుక్రవారం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏడీఎఫ్ ద్వారా బ్రాహ్మణపల్లిలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఏక్సైర్స్ సంస్థ సహకారంతో అందచేసిన డిజిటల్ క్లాస్ రూం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యారంగంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. అందరి లాగే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 12వ వార్డు శుక్రవారం పసుపుమయం అయినది. కావలి పట్టణంలోని 12వ వార్డు వైసీపీ ఇంచార్జి దావులూరి శ్యాంసన్ వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అరుంధతి పాలెంలో శ్యాంసన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, ఏబిఎం సంస్థల అధినేత జిడిడి దివాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా వార్డులోని మహిళలు క్రిష్ణారెడ్డికి హారతులు పట్టారు. భారీగా తరలివచ్చిన జనం క్రిష్ణారెడ్డిని ఆశీర్వదించారు. వార్డులోని ప్రజలు భారీగా ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. టీడీపీ లో భారీగా చేరిన వారికి క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దావులూరి శ్యాంసన్ మాట్లాడుతూ వైసీపీలో అన్నీ మోసపు మాటలేనని, ఏ ఒక్క అభివృద్ధి పని చేయించుకోలేని పరిస్థితి అని తెలిపారు. ఎమ్మెల్యే చెప్పేవన్నీ అబద్దాలే అని, ఒక్కటి కూడా నిజం ఉండదన్నారు. కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించే వరకు విశ్రమించనని అన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడతూ అరుంధతి వాడతో నాకు ప్రత్యేక బంధం ఉందని, అరుంధతీయుల దైవం మాతమ్మను తీసుకొని వచ్చి బట్టలు పెట్టడం మా ఇంటి ఆనవాయితీ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నాకు మీ ఆశీర్వదాలు కావాలన్నారు. ప్రతి ఒక్కరి కష్టాల్లో తోడుగా ఉంటానని, అండగా ఉంటానని అన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి పథకం చంద్రబాబు ప్రవేశ పెట్టినదే అని అన్నారు. చంద్రబాబు వస్తేనే యువతకు ఉపాధి, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు పలు పథకాలు తీసుకు వస్తున్నారని తెలిపారు. కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా చూడాలని, మనస్పర్థలు పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ సైకిల్ కే ఓటు వెయ్యాలన్నారు. మన జీవితాల్లో వెలుగులు రావాలంటే ఎమ్మెల్యేగా క్రిష్ణారెడ్డి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలన్నారు. 12వ వార్డు టీడీపీ ఇంచార్జి దావులూరి దేవ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, అక్కిలగుంట సూర్యప్రకాష్, బొమ్మ శ్రీనివాసులు, బొమ్మ వెంకట్రావు, రమణయ్య, వెంకట రమణయ్య, జయమ్మ, చెవూరు రఘురామ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మాచవరంలో బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలం మాచవరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై సాంస్కృతిక కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బాల్యవివాహాలు జరిపించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు జరిపిస్తే జరిగే అనర్థాలను గురించివివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదని 18 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు అమ్మాయిలకు వివాహం చేయకూడదని తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే జరిగే నష్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిడిపిఓ శర్మిష్ట , సూపర్వైజర్ ప్రభావతి,సచివాలయం పంచాయతీ సెక్రెటరీ అంజయ్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :: సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం, పొదలకూరుపట్టణం, సంగం రోడ్డులోని ఓ ప్రైవేట్ ప్రాంగణంలో నిర్వహించే నారా లోకేష్ బాబు శంఖారావం సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులతో టీడీపీ ఇంచార్జ్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , యువనేత ,సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపొదలకూరు మండల నాయకులు తోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ శంఖారావం కార్యక్రమలో భాగంగాఈ నెల7న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొంటారు. ఈ సభకు సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. తదుపరిపొదలకూరుమండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీ లతో సమావేశం నిర్వహించి బాబుసూపర్-6కిట్లను అందచేశారు ప్రతిఒక్క బూత్ ఇంచార్జీ రేపటి నుండి మీకుకేటాయించినబూత్లలో బాబు సూపర్ -6 గురించి వివరిస్తూ,బాట్ యాప్ లో రోజుకు 50 రిజిస్ట్రేషన్ లు చేసేలా క్లస్టర్ యూనిట్ ఇంచార్జీ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

వైసిపికి గురువా రెడ్డి రాజీనామా

విశాలాంధ్ర-ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సొసైటీ అధ్యక్షులు ఉండేలా గురువారెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలవల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తనతోపాటు మండలంలోని మాజీ సొసైటీ అధ్యక్షులు సర్పంచులు ప్రస్తుత సర్పంచులు ఎంపీటీసీలు రాజీనామా చేశారు. ఈసమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల పరిధిలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వలేటివారిపాలెం కు చెందినకొల్లు కిషోర్ బాబు శుక్రవారం పరీక్ష సామాగ్రి అందజేశారు విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆకాంక్షతో పరీక్షా సామాగ్రి పంపిణీ చేసినట్లు కిశోర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో సహా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పలువురికి నివాళులర్పించిన కావ్య

విశాలాంధ్ర - కావలి : పట్టణ 9వ వార్డు మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం నాయకులు బిట్రగుంట శివ తండ్రి బిట్రగుంట సుబ్బారావు మృతి చెందగా, విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కావలి పట్టణం కసవరాజు వారి వీధికి చెందిన వంటేరు పద్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్ తరలింపును వ్యతిరేకిస్తూ నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కంటైనర్ టెర్మినల్ తరలింపును వ్యతిరేకిస్తూ శుక్రవారం నెల్లూరు నగరంలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ తరలింపు ప్రక్రియను అదాని యాజమాన్యం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. పోర్టును ఏర్పాటు చేసింది జిల్లా, రాష్ట్ర అభివృద్ధి కోసం అని,అదాని అభివృద్ధి కోసం కాదని హితవుపలికారు. అదాని తన నియంత్రణలోని థర్మల్ విద్యుత్ స్టేషన్లఅభివృద్ధి కోసం కృష్ణపట్నం పోర్టును బొగ్గుమయంగా చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రయత్నాలను అడ్డుకోవాలని, తన పోర్టుల అభివృద్ధి కోసం కృష్ణపట్నం పోర్టును పావుగా వాడుకోవాలనుకుంటున్న ఆదాని సంస్థ దుష్టపన్నాగాలను నియంత్రించాలని, కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలు యధా విధంగా సాగేలా చూడాలని ఆయనడిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలింపును వెంటనే నిలుపుదా చేయాలని ఈ విషయంపై ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేసి నెల్లూరు జిల్లా ప్రజానీకానికి ఉన్నటువంటి ఏకైక పారిశ్రామిక ప్రాంతమైనటువంటి కష్టపడ్డాం కోర్టుని పూర్తిగా అదాని చేతుల్లో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రజలందరినీ మోసం చేస్తున్నదని తక్షణం ఈ విషయంపై మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణం జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు ద్వారా కంటైనర్ టెర్మినల్ వ్యాపారాలు నిర్వహించే విషయంపై షెడ్యూల్ విడుదల చేసే విధంగా కృషి చేయాలని లేకపోతే రానున్నటువంటి ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని జిలాని ఖాన్ అన్నారు. ఈకార్యక్రమంలోకార్మిక నాయకులు ఏఐటీయూసీ నాయకులు ముక్తి ఆర్, సిఐటియు నాయకులు అజయ్ కుమార్, ప్రసాద్, నాగేశ్వరరావు, మోహన్ రావు, గోగులశ్రీనివాసులు, ఐఎఫ్టియు (న్యూ) నాయకులు యానాదయ్య, శర్వాన్. పలు ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు,కార్మికులు పాల్గొన్నారు.

చారిత్రాత్మకం-ఇళ్ల పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర- ఆత్మకూరు : ఏ ఒక్క పేద కుటుంబం స్వంతిల్లు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఇళ్ల పట్టాల పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్ల పట్టాలు మంజూరు అయి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న లబ్దిదారులకు వాటిని ఎమ్మెల్యే మేకపాటి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ స్వంతింటి కలను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇళ్ల పట్టాలను అందచేయడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్లు సైతం చేసి లబ్దిదారులకు అందచేయడంతో వారి సంతోషం వెలకట్టలేనిదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 4219 మంది లబ్దిదారులకు పట్టాలు మంజూరు కావడంతో వారికి అందచేయడం జరిగిందని, తమ పట్టాలను పొందేందుకు మహిళలు తమ కుటుంబాలతో సహా వచ్చి ఆనందంగా పట్టాలు తీసుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తెలిపిన హామిల్లో కీలకమైనది ఇళ్ల పట్టాల పంపిణీయేనని, జగనన్న ప్రభుత్వం పట్టా పొందిన ప్రతి ఒక్కరికి శాశ్వత ఆస్తి లభించినట్లు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, జే సి ఎస్ రూరల్ కన్వీనర్ వాళ్లకు వల్లభనేని రాజేంద్ర నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పాల్గొన్నారు.